క్లుప్తంగా

14న హనుమజ్జయంతి



చిక్కడపల్లి: చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 14న హనుమజ్జయంతి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మురళీప్రసాద్, ఈఓ ఎం.దేవనాథం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మన్యుసూక్త పూర్వక పంచామృత సింధూర అభిషేకం, అర్చన, ఆకుపూజ, వడమాల పూజలు జరుగుతాయని తెలిపారు.

జాతీయ నృత్యోత్సవం ప్రారంభం



నృత్యోత్సవంలో కళాకారులు విజయభాస్కర్ తదితరులు

చిక్కడపల్లి: ప్రముఖ సాంస్కృతిక విద్యాసేవా సంస్థ సృజన కల్చరల్ అండ్ లిటరసీ ఆర్గనైజేషన్ నిర్వహణలో ఎస్.ఎండీ.సీ. సౌజన్యంతో 12 రాష్ట్రాల్లో జరిగే జాతీయ నృత్యోత్సవ్ చత్తీస్‌ఘడ్‌లో శుక్రవారం ప్రారంభయ్యాయి. రమ్య కూచిపూడి నాట్యంతో ప్రారంభమైన ప్రదర్శన టిక్రం వర్మజాన పదం, రిత్విక్ వెంకట్ అర్ధనారీశ్వరం, అచ్యుత మానస కథక్, వినోద్ ఆనంద్ పెరిణి, రమణకుమారి నాట్యాలను ప్రదర్శించారు. అతిథులుగా ఎస్‌ఎండీసీ అధికారులు విజయభాస్కర్, ధర్మేంద్ర ఆచార్య అంబడి, ఫాల్గుణి కళాకారులను సత్కరించారు. సంస్థ అధ్యక్షులు అంజనాచౌదరి, కార్యదర్శి రమ్యశశిసుధీర్ పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితోనే ఉజ్వల భవిష్యత్తు



జ్ఞాపికను ప్రదానం చేస్తున్న దృశ్యం

కాచిగూడ: నైపుణ్యాభివృద్ధి కలిగిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ లేదని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రామయ్య అన్నారు. కాచిగూడలోని ఎంఎస్‌ఎస్ లా కళాశాల, ఆర్.జి.కేడియా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 'విద్యలో నాణ్యతా నైపుణ్యం' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణను వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ డీవీజీ కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీహరి, రాంచంద్రమూర్తి, ప్రొఫెసర్ డాక్టర్ వందన సాంబ తదితరులున్నారు.

ఆత్మస్థైర్యానికి కరాటే దోహదం



కాచిగూడ: ఢిల్లీలో ఇటీవల జరిగిన 7వ నేషనల్ ఫ్లయింగ్ కిక్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్‌లో కేర్ మోడల్ హైస్కూల్ విద్యార్థులు 10 మంది ఛాంపియన్స్‌గా నిలిచారని కరాటే మాస్టర్ కళ్యాణ్ గౌడ్ తెలిపారు. పిల్లల్లో మానసిక వికాసం, ఆత్మ స్థైర్యం పెంపొందించడానికి కరాటే విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రిన్సిపాల్ ఆవుల పద్మ, విద్యార్థులు లాస్య, విధుల వసంతి, సాయినాథ్, శ్రేయ, కార్తీక్, అభినవ్, అఖిల్, దీప్తి, శ్వేత తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు

కాచిగూడ: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. గత కొంత కాలంగా రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ వీరి విషయంలో సానుభూతితో సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. 9355 మంది పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. డాక్టర్ ప్రశాంత్ నిమ్‌కర్, సీహెచ్ ప్రదీప్‌గౌడ్, భూషణ్ భాస్కర్, శివనాగేశ్వర్‌రావు, ధరణీధర్ యాదవ్ తదితరులున్నారు.

అధికారమే లక్ష్యంగా సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

కవాడిగూడ/ముషీరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వివరించి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా బూత్‌స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి బీజేపీ నేతలకు సూచించారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నుంచి రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కుటుంబపాలనతో విసిగిపోయారన్నారు. వారి కుటుంబ పాలనకు స్వస్తి చెప్పి బీజేపీ అధికారంలోకి తీసుకొచ్చేలా కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ మల్లంపేట రమేష్‌రాం ఆధ్వర్యంలో శుక్రవారం కవాడిగూడ డివిజన్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రితో పాటు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని దీని కోసం బీజేపీ నాయకులు కార్యకర్తలు బూత్‌స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త బీజేపీ అధికారంలోకి వచ్చేలా శాయశక్తులా కృషి చేయాలని, ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీజేపీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు రచనశ్రీ, సుప్రియాగౌడ్, కె.రవిచారి, పావనీవినయ్‌కుమార్, బీజేపీ నేతలు శంకర్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, భరత్‌గౌడ్, సలంద్రి, శ్రీనివాస్‌యాదవ్, రాజుగౌడ్, వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఎంసీ మహేందర్‌బాబు, బద్రినారాయణ, సాయిచంద్, అరుణ్‌కుమార్, నరేష్‌కుమార్, నందు, విశ్వం, సూర్యారావు, మంగళ, బెజవాడ రవీందర్, శేషసాయి, నవీన్, మాధవి, ఉమేష్ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

'అంబర్‌పేట్‌లో బీజేపీ జెండా ఎగరాలి'..

కాచిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేటలో బీజేపీ జెండా ఎగురవేసే విధంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో క్రమశిక్షణ గల సైనికుల వలే పనిచేయాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన అంబర్‌పేట నియోజకవర్గం బీజేపీ కార్యకర్తలు, పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో పార్టీ ఓ బలమైన శక్తిగా అవతరించిందని పార్టీని మరింతగా విస్తృతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో అందరూ.. పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. యోగా ద్వారా భారతదేశ కీర్తి, సాంస్కృతిని ప్రపంచానికి మరోసారి చాటాలన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ నేతలు వెంకట్‌రెడ్డి, పాపారావు, కృష్ణగౌడ్ అమృత, పద్మా వెంకట్‌రెడ్డి, వనం రమేష్, కన్నెరమేష్‌యాదవ్, అజయ్, యశ్వంత్, శ్రీధర్, ప్రవీణ్ తదితరులున్నారు.

పదోతరగతిలో ప్రగతి పాఠశాల ఉత్తమ ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: ప్రతిభతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో బాపూనగర్‌లోని ప్రగతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు మహేష్, పూజన్, మూగ్ని లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఒకొక్కరికి రూ.5000ల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేసి ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ పాఠశాలలో 113 మందికి 110 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్.మధుసూదన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య వృత్తిలో నర్సుల పాత్ర కీలకం



క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పిస్తున్న ఫీవర్ నర్సింగ్ సిబ్బంది

నల్లకుంట: వైద్య వృత్తిలో నర్సుల పాత్ర కీలకమని నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ అన్నారు. శుక్రవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించారు. దీనికి హాజరైన నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ ×లేడి విత్ ద ల్యాంప్‌౹ ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం నర్సింగ్ సిబ్బందితో కలిసి క్యాండిల్స్ వెలిగించి నైటింగేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. రోగి ఆరోగ్యం మెరుగుపడటానికి వైద్యులతో పాటు నర్సుల పాత్ర కూడా ముఖ్యమన్నారు. నర్సింగ్ వృత్తికి స్ఫూర్తిని అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని ప్రపంచ నర్సుల దినోత్సవంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. హెడ్ నర్సులు చంద్రకళ, స్వర్ణలత, టీవీ శోభ, సునీత, సంగీత, మేరీ, చంద్రకళ, విజయశోభ, స్టాఫ్ నర్సులు హేమలత మేరీ కోలి, భవాని, మంజుల, నాగలక్ష్మి, అమిత్, రాజేశ్వరి, రోజ, వసంత, వసీమ్ తదితరులున్నారు.

సేవకు ప్రతి రూపం నర్సు..

నల్లకుంట: సేవకు ప్రతి రూపం నర్సులని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) నర్సింగ్ యూనిట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.సులోచన అన్నారు. నల్లకుంటలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ (డీడీసీఓఎన్), నర్సింగ్ స్కూల్ సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం డీడీఎంఎస్ ఆడిటోరియంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన సులోచన 'లేడి విత్ ద ల్యాంప్' ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేసి నివాళులర్పించి మాట్లాడారు. డీడీ



డీడీఎంఎస్ నర్సింగ్ యూనిట్ చైర్‌పర్సన్ సులోచన తదితరులు

ఎంఎస్ నర్సింగ్ యూనిట్ కార్యదర్శి రెడ్డి రాణి, డీడీసీఓఎన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనిత వాణి, నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ సింప్లీ, నర్సింగ్ యూనిట్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఆర్ క్రికెట్ లీగ్ - 2

కవాడిగూడ: రాష్ట్ర తొలి హోంశాఖ మంత్రి ఉద్యమకారుడు నాయిని నర్సింహ్మారెడ్డి జయంతి సందర్భంగా ఎన్‌ఎస్‌ఆర్ మెమోరియల్ క్రికెట్ లీగ్ టూ మ్యాచ్‌లను శ్రీనివాస్‌రెడ్డి, కుమారుడు దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టొర్నమెంట్‌లో 120 జట్లు పాల్గొనగా.. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లకు రోహిత్ సీసీ రాంనగర్, గణేష్ సీసీ రాంనగర్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. మొదట బ్యాటింగ్ చేసిన రోహిత్ జట్టు 36 బాల్స్‌కు 90 రన్స్ కొట్టారు. తర్వాత 91 పరుగులను ఛేదించేందుకు గణేష్ సీసీ రాంనగర్ జట్టు క్రీడామైదానంలోకి దిగింది. 36 బాల్స్‌లో 70 పరుగులకు చేరుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లలో విజేతలుగా రోషిత్ సీసీ రాంనగర్ విజేతగా నిలిచింది. విజేతలకు హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ రోహిత్ జట్టుకు రూ.లక్ష చెక్కు, మెమోంటో, రన్నర్ గణేష్ టీమ్‌కు రూ.50 వేల చెక్కు మెమోంటోలను అందజేశారు.

◆ మొదట బ్యాటింగ్ చేసిన రోహిత్ సీసీ జట్టు క్రీడాకారుడు సల్మాన్ 15 బంతుల్లో 38 పరుగులు చేసి జట్టు గెలుపునకు పుణాది వేశారు. ఫైనల్ మ్యాచ్ ఎంపైర్‌గా సిద్దిక్, మహేష్‌లు వ్యవహరించారు. క్రీడా మైదానంలో అందరినీ ఆకట్టుకునేలా సీనియర్ క్రీడాకారుడు సురాజ్ తన యాంకరింగ్‌తో ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, మెమోరియల్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్‌రెడ్డి, హోంమంత్రి కుమారుడు అజీజ్‌అలీ, మ్యాచ్ నిర్వాహకులు సాయియాదవ్, కార్తిక్ యాదవ్, సిద్దిక్, నాయకులు నేత శ్రీను, కల్వ గోపి, శివ, సిరిగిరి శ్యామ్, బలకరి రమేష్, రావులు తదితరులు పాల్గొన్నారు.

సంగీత ఉపాసనతో మానసిక ఉల్లాసం



శివపార్వతిని సన్మానిస్తున్న వోలేటి పార్వతీశం, వెంకట్‌రెడ్డి తదితరులు

చిక్కడపల్లి: సంగీత ఉపాసనతో మానసిక ఉల్లాసం వల్ల రుగ్మతల నుంచి దూరం కావచ్చని ప్రముఖ సాహితీవేత్త వోలేటి పార్వతీశం అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగానసభ ప్రధాన వేదికపై శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో శుక్రవారం సంగీత గురువు చిల్లా శివ పార్వతి జన్మదిన వేడుక సందర్భంగా ఆమె శిష్యబృందం పలు సినీ గీతాలతో పాటు వాగ్గేయకారుల గీతాలను గానం చేశారు. అనంతరం సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్వతీశం పాల్గొని శివపార్వతిని సత్కరించి మాట్లాడారు. కళాపోషకుడు వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించిన సభలో త్రినాథరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

అంబర్‌పేట: ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్ అంబర్‌పేట్ మల్లికార్జుననగర్‌లో నివసిస్తున్న కె.శ్రీదేవి కుమార్తె మాలతి (30) శ్రీదేవి భర్త మృతి చెందడంతో కూతురు మాలతితో కలిసి ఉప్పల్‌లోని ఓ ఎలక్ట్రానిక్ షోరూమ్‌లో పనిచేస్తోంది. కాగా.. ఈ నెల 8న శ్రీదేవి బంధువుల వివాహానికి ఏపీలోని వారి స్వగ్రామమైన అనకాపల్లికి వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న కుమార్తె ఈ నెల 11న సాయంత్రం తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హౌసింగ్ సెక్టార్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న గారె వెంకటేష్ మాదిగ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న ఓ హౌసింగ్ సెక్టార్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి (టీఎంపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు గారె వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. డీటీసీపీ లేఔట్ ముసుగులో భారీ మోసం చేయటం వల్లే వేలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని టీఎంపీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన స్కామ్‌ల గురించి వివరిస్తూ.. విమర్శించారు. వెంచర్ మోసాలపై ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని వేసి ప్లాట్లు కొన్న బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గత 15 ఏళ్ల నుంచి హబ్సిగూడ, ఎల్‌బీనగర్ కేంద్రంగా చేసుకుని యాదగిరిగుట్ట, షాద్‌నగర్, శ్రీశైలం హైవేలలో వెంచర్ల పేరుతో వేల మందిని ఏజెంట్లుగా పెట్టుకొని ఈఎంఐలు కట్టించుకుని సమయం దాటిపోయినా కూడా రిజిస్ట్రేషన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంస్థకు సంబంధించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభాకర్‌ను పరామర్శించిన విజయశాంతి



రామంతాపూర్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ తండ్రి మురళీధర్‌రావు వైకుంఠ సమారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ ఎంపీ విజయశాంతి రామంతాపూర్ నెహ్రూనగర్‌లోని ప్రభాకర్ స్వగృహానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోరిగే కృష్ణ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకటరావుతో పాటు ఇతర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఇందిరాపార్కులో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు చర్యలు

కవాడిగూడ: నగరంలో ప్రసిద్ధిగాంచిన ఇందిరాపార్కులో వాకర్స్, స్థానికులు, సందర్శకుల విజ్ఞప్తి మేరకు పార్కులో అధునాతన స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలిపారు. శుక్రవారం ఇందిరాపార్కులో జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు గోపాల్, ఉద్యానవన అధికారులతో కలిసి పార్కులో స్విమ్మింగ్ పూల్ స్థలాన్ని పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఇందిరాపార్కులో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేసే స్థలాన్ని మ్యాప్‌కు వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. నగరం నడిబొడ్డున ఉన్న ఇందిరాపార్కులో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ డీఈ గోపాల్, ఉద్యానవన వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ముఠాజైసింహా, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్‌గౌడ్, ప్రకాష్, శ్రీధర్‌రెడ్డి, అనిల్, ఇందిరాపార్కు సూపర్ వైజర్లు మౌనిక, శ్యామల, నర్సరీ, ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: వీఆర్ఏలకు అసెంబ్లీలో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత ఉన్నవారికి పదోన్నతులు, 80 రోజుల సమ్మె కాలానికి వేతనం తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 23 వేల మంది రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవటంలో వారు చేస్తున్న కృషి మరువలేనిన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని చెప్పారు. జేఏసీ నాయకులు వంగూరి రాములు, ఎం.ప్రసాద్, శ్రీరాంనాయక్, శోభన్ నాయక్, సుధాకర్, రాములు తదితరులున్నారు.

ఆకట్టుకున్న దశావతారం నాటక ప్రదర్శన



నాటక ప్రదర్శనతో ఆకట్టుకున్న విద్యార్థులు

కాచిగూడ: 'బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ థియేట్రిక్స్ క్లబ్' ఆధ్వర్యంలో విష్ణుమూర్తి 10 అవతారాలను చూపించే అద్భుతమైన దశావతారం నాటక ప్రదర్శనను కాచిగూడలోని కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులు ప్రదర్శించారు. శుక్రవారం 25 మంది విద్యార్థి కళాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శన చేశారు. కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక, కళారంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అన్ని రంగాలపై విద్యార్థులకు అవగాహన ఉన్నప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారన్నారు. ఆ దిశగా విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ అభిరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ కుమార్, డాక్టర్ ఎం.జానకీరామ్, డాక్టర్ వెంకటయ్య తదితరులున్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు



వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట: డివిజన్ పరిధిలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి తెలిపారు. శుక్రవారం తుకారాంగేట్ వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బస్తీల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే తుకారాంగేట్‌లో సీసీ రోడ్డుతో పాటు బస్తీలో రాకపోకలు సజావుగా సాగేలా మెట్లదారి పనులను కూడా ప్రారంభించామన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ సహకారంతో రానున్న రోజుల్లో డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీను, జీహెచ్‌ఎంసీ డీఈ పద్మలత, ఏఈ వేణు, పార్టీ నేతలు వడ్డెర ఎల్లయ్య, వడ్లూరి రవి, వసంత, మహ్మద్, గౌస్, నర్సింగ్, దేవయ్య, శకుంతల పాల్గొన్నారు.

నేడు ప్రొ.ఓంకార్ సంస్మరణ సభ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పూర్వవిద్యార్థి, దివంగత ప్రొ.ఓంకార్ సంస్మరణ సభను నేడు (13న) నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ పూర్వవిద్యార్థుల పక్షాన కన్వీనర్ గురవారెడ్డి తెలిపారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ఓంకార్ అభిమానులు, విద్యార్థులు, మిత్రులు, ఇతరులు హాజరుకావాలని కోరారు.

పూర్తి స్థాయిలో పూడికతీత పనులు చేపట్టాలి

అంబర్‌పేట: వేసవి కాలం ముగిసేలోపు నాలాల పూడికతీత పనులను పూర్తి చేయాలని బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం డివిజన్‌లోని మహంకాళి ఆలయం లేన్‌లో నాలా పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలంలో వరదనీటి ముంపు ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా నాలా పూడికతీత పనులను పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, చుక్క జగన్, రంగంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

నింబోలిఅడ్డ మెయిన్‌రోడ్డులో..

కాచిగూడ: నింబోలిఅడ్డ మెయిన్ రోడ్డులో వర్షపు నీరు రోడ్లపై నిలుస్తుండటంతో స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ నింబోలిఅడ్డలో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించి వర్షపునీరు వెళ్లే పైపులైన్‌లలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి పూడికతీత పనులను చేపట్టారు. ప్రజలకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ సూచించారు. బీజేపీ నేతలు కన్నె రమేష్ యాదవ్, భీమ్‌రాజ్, నరేష్, శ్రీకాంత్, రవియాదవ్, కృష్ణ, సంతోష్, దినేష్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్